క్లుప్తంగా

నేడు 'గడప గడపకూ మన ప్రభుత్వం'

కుందుర్పి: మండల కేంద్రంలో గురువారం మధ్యాహ్నం 3 గంటలకు మంత్రి ఉషశ్రీచరణ్ ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పార్టీ మండల కన్వీనర్ సత్యనారాయణ శాస్త్రి బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

కూడేరు: కూడేరు సచివాలయం-2 పరిధిలో గురువారం ఉదయం 9 గంటలకు ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీపీ నారాయణరెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు తోపుదర్తి వెంకటలక్ష్మి ఓ ప్రకటనలో తెలిపారు.

బొమ్మనహాళ్: మండలంలోని కొలగానిహళ్లి, మైలాపురం గ్రామాల్లో గురువారం ఉదయం 6:30 గంటలకు ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఈశ్వర్‌రెడ్డి తెలిపారు.

రూ.20 లక్షలతో అంబేడ్కర్ భవన నిర్మాణం

కుందుర్పి: మండల కేంద్రంలో అంబేడ్కర్ భవన నిర్మాణానికి ప్రభుత్వం రూ.20 లక్షల నిధులు మంజూరు చేసినట్లు ఎంపీడీఓ నారాయణస్వామి తెలిపారు. బుధవారం అధికారులతో సమీక్ష నిర్వహించారు. భవన నిర్మాణానికి 10 సెంట్ల స్థలం అవసరమని తెలిపారు. పంచాయతీ, రెవెన్యూ అధికారులు స్థలాన్ని కేటాయించాలని సూచించారు.

ఘనంగా భీష్మ ఏకాదశి


భీష్ముడి చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న బెస్త సంఘం నాయకులు

ఉరవకొండ: పట్టణంలోని తెలుగు తల్లి విగ్రహం వద్ద బుధవారం భీష్మ ఏకాదశిని పురస్కరించుకుని బెస్త సేవా సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు బెస్త తిప్పయ్య ఆధ్వర్యంలో సంబరాలు చేసుకున్నారు. బెస్త సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు కె.వి రమణ ఆధ్వర్యంలో భీష్ముడి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం ప్రభుత్వాస్పత్రిలోని రోగులు, పిల్లల ఆశ్రమ పాఠశాల పిల్లలకు పాలు, పండ్లు బ్రెడ్లు అందజేశారు. కార్యక్రమంలో బెస్త సంఘం నాయకులు భాస్కర్, వెంకటేష్, రామన్న, హరి, నాగన్న పాల్గొన్నారు.

వజ్రకరూరు: మండల కేంద్రంలో బుధవారం భీష్మ ఏకాదశిని ఘనంగా జరుపుకున్నారు. స్థానిక బెస్త వీధిలో భీష్మ మహరాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి క్షీరాభిషేకం చేశారు. ప్రత్యేకంగా అలంకరించిన ట్రాక్టర్‌లో భీష్మ మహరాజ్ చిత్రపటాన్ని ఊరేగించారు.

నియామక పత్రాలు అందజేత

కూడేరు: జాబ్‌చార్ట్ మేరకు విధుల పట్ల అంకిత భావంతో పని చేస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఎంపీపీ నారాయణరెడ్డి వలంటీర్లకు సూచించారు. తిమ్మాపురం, కొర్రకోడు గ్రామాల్లో ఖాళీగా ఉన్న వలంటీర్ పోస్టులకు ఎంపికైన రజని, అనిల్ కుమార్‌కు బుధవారం నియామక పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ నాగభూషణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పండుగలా పింఛన్ల పంపిణీ


పింఛన్ సొమ్ము అందజేస్తున్న జిల్లా అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ టి.రాజశేఖర్‌రెడ్డి

వజ్రకరూరు: ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కే దక్కుతుందని జిల్లా అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ టి.రాజశేఖర్‌రెడ్డి అన్నారు. బుధవారం వజ్రకరూరులో వలంటీర్లతో కలిసి లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు.

గుమ్మఘట్ట: మండల వ్యాప్తంగా 6114 మంది పింఛన్ లబ్ధిదారులు ఉండగా.. 4,843 మందికి పింఛన్లు పంపిణీ చేసినట్లు ఎంపీడీఓ శ్రీనివాసులు తెలిపారు.

రాయదుర్గంటౌన్: పట్టణంలో మొత్తం 6,574 పింఛన్లను పంపిణీ చేయాల్సి ఉండగా మొదటి రోజు బుధవారం 87 శాతం మందికి పింఛన్లను పంపిణీ చేసినట్లు కమిషనర్ దివాకర్‌రెడ్డి తెలిపారు. పట్టణంలోని 29వ వార్డుకు చెందిన పింఛన్‌దారురాలు లక్ష్మి కాన్పు కోసం కళ్యాణదుర్గానికి వెళ్లింది. విషయం తెలుసుకున్న వార్డు ఇన్‌చార్జ్ వైజాగ్ రిబ్కా, రవి దంపతుల సహకారంతో వలంటీర్ లీలావతి బుధవారం కళ్యాణదుర్గానికి వెళ్లి పింఛన్ అందజేసింది.

భూ పంపిణీలో ప్రాధాన్యత ఇవ్వాలి

కళ్యాణదుర్గం: నియోజకవర్గంలో అర్హులైన దళితులకు భూ పంపిణీలో ప్రాధాన్యత ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో బుధవారం విలేకరులతో మాట్లాడారు. పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలన్నారు. అర్హులైన వారికి 3 ఎకరాల భూమి కేటాయించాలని కోరారు. సమావేశంలో నియోజకవర్గ అధ్యక్షుడు లక్ష్మణమూర్తి, ఉరవకొండ రాజు, అనంతపురం, సత్యసాయి జిల్లాల ఉపాధ్యక్షుడు టైలర్ వన్నూరుస్వామి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా జగనన్న పాలన


శెట్టూరు: చెర్లోపల్లిలో బుక్‌లెట్లు అందజేస్తున్న మంత్రి ఉషశ్రీచరణ్


కణేకల్లు: సంక్షేమ పథకాలను వివరిస్తున్న విప్ కాపు


ఉరవకొండ: పథకాల లబ్ధిపై ఆరా తీస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వ

- 'గడప గడపకూ మన ప్రభుత్వం'లో మంత్రి ఉషశ్రీచరణ్, ప్రభుత్వ విప్ కాపు, మాజీ ఎమ్మెల్యే విశ్వ

శెట్టూరు: రాష్ట్రంలో గత మూడేళ్లుగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో పారదర్శక పాలన సాగుతోందని రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి కేవీ ఉషశ్రీచరణ్ అన్నారు. రాష్ట్రంలో ప్రతి గడప (ప్రతి కుటుంబం) మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్ ఉండాలని కోరుకుంటోందని స్పష్టం చేశారు. బుధవారం మండల పరిధిలోని చెర్లోపల్లి, మాలేపల్లి గ్రామాల్లో గడప గడపకూ మన ప్రభుత్వం నిర్వహించారు. తొలుత చెర్లోపల్లి గ్రామానికి చేరుకున్న మంత్రికి ఎంపీపీ లక్ష్మీదేవి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు గజమాలతో స్వాగతం పలికారు. అనంతరం రెండు గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లిన మంత్రి.. ఇప్పటి వరకూ ప్రభుత్వం ద్వారా అందిన సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. పథకాల ద్వారా చేకూరిన లబ్ధిని వివరిస్తూ బుక్‌లెట్లను అందజేశారు. బుక్‌లెట్లలో ముద్రించిన పథకాలు అందాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అమ్మ ఒడి, చేయూత పథకాలతో మా కుటుంబాలకు మేలు జరిగిందని లబ్ధిదారులు మంత్రికి తెలిపారు. ఇంటి వద్దకే రేషన్ అందుతోందా? వలంటీర్లు ఇంటి వద్దకే వచ్చి పింఛన్ అందిస్తున్నారా అని ఆరా తీశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా.. ప్రజల జీవన ప్రమాణాలు, వారి శ్రేయస్సే లక్ష్యంగా జగనన్న పరిపాలన అందించారన్నారు. ఇంతటి సంక్షేమం, అభివృద్ధి అందిస్తున్న ముఖ్యమంత్రి జగనన్న కావాలా? కేవలం ముఖ్యమంత్రి పీఠం మీద మోజుపడ్డ చంద్రబాబు కావాలా? ఆలోచించుకోవాలన్నారు. జగనన్న అందిస్తున్న పథకాలను చూసి ఓర్వలేని తెలుగు తమ్ముళ్లు అసత్య ప్రచారాలతో పబ్బం గడుపుతున్నారని దుయ్యబట్టారు. గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మిస్తామన్నారు. ఇల్లు లేని ప్రతి కుటుంబానికి సొంత ఇళ్లు మంజూరు చేస్తామన్నారు.కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ సోమనాథ రెడ్డి, జెడ్పీటీసీ మంజునాథ, సచివాలయాల కన్వీనర్ తీన్మార్ తిమ్మరాజు, వైస్ ఎంపీపీ చెవుల కిష్టప్ప, ఎంపీటీసీ నరసింహులు, మాజీ ఎంపీపీ రామభీమప్ప, సర్పంచులు గొర్ల గంగాధర, జ్యోతి, సత్యానారాయణ రెడ్డి, ఈరన్న, నాగరాజు, ప్రకాష్, వెంకటేశులు, వన్నూరుస్వామి, నాయకులు ముత్యాలు, శ్యాంసుందర్, టైలర్ వన్నూరుస్వామి, విరుపాక్షి, హరినాథ రెడ్డి, బొమ్మజ్జి రమేష్, రామకృష్ణ, ఆనందప్ప, మల్లేశప్ప, సూరప్ప, హనుమంతరాయుడు, ఖాసీంసాబ్, వెంకటేశు, సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

హామీ నెరవేర్చిన మంత్రి ఉషశ్రీచరణ్..

కళ్యాణదుర్గం: గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఓ వికలాంగుడికి ఇచ్చిన హామీని రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి కేవీ ఉషశ్రీ చరణ్ నెరవేర్చారు. వివరాలు.. మున్సిపాలిటీ పరిధిలోని కుమ్మరి వీధికి చెందిన నాగన్న వికలాంగుడు. అయితే సదరం సర్టిఫికెట్‌లో వికలాంగత్వం తక్కువగా ఉండటంతో ఇతడికి పింఛన్ రాలేదు. గత నెలలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్లిన మంత్రికి నాగన్న సమస్యను చెప్పుకున్నాడు. స్పందించిన మంత్రి వెంటనే సదరం క్యాంపుకు నాగన్నను తీసుకెళ్లాలని మున్సిపల్ వైస్ చైర్మన్ జయం ఫణి, ఉద్యోగులను ఆదేశించారు. అనంతరం మంజూరైన సదరం సర్టిఫికెట్‌ను సచివాలయంలో అప్‌లోడ్ చేశారు. ఫిబ్రవరి నెలకు సంబంధించి నాగన్నకు పింఛన్ మంజూరు కావడంతో బుధవారం కో–ఆప్షన్ అప్జల్, నాయకులు జోసెఫ్ కిశోర్, తిప్పేస్వామి, వెల్ఫేర్ అసిస్టెంట్ దివ్య తదితరులు అందజేశారు.

3 వేల మందికి ఇళ్ల పట్టాలిచ్చాం..

ఉరవకొండ: గత టీడీపీ హయాంలో ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ పట్టణంలో పేదలకు దొంగపట్టాలు ఇచ్చి మోసగించారని మాజీ ఎమ్మెల్యే, పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి తెలిపారు. అయితే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పట్టణంలోని 3 వేల మందికి ఇంటి పట్టాలు అందించి పక్కా ఇళ్లు కట్టించడం జరిగిందన్నారు. బుధవారం ఉరవకొండ పట్టణంలోని సచివాలయం-3 పరిధిలోని 10వ వార్డులోని వేంకటేశ్వర స్వామి ఆలయం నుంచి గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఇంటింటికీ తిరుగుతూ సంక్షేమ పథకాల బుక్‌లెట్లను అందజేశారు. ప్రభుత్వం నుంచి చేకూరిన లబ్ధిని వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కోర్టు వివాదంలో ఉండటం వల్ల కొంతమందికి ఇంటి స్థలాలు చూపలేదని, మరో రెండు నెలల్లో అర్హులైన వారిందరికి ఇంటి స్థలాలు చూపుతామన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు వెల్లాల వాసుదేవుడు, ఎంపీటీసీ వన్నూర్‌సాబ్, ఎంపీపీ చంద్రమ్మ, వైస్ ఎంపీపీ నరసింహులు, జెడ్పీటీసీ సభ్యురాలు ఏసీ పార్వతమ్మ, ఉపసర్పంచ్ వన్నప్ప, టౌన్ బ్యాంకు అధ్యక్షుడు కుళ్లాయిస్వామి, కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ గోవిందు, జైనబ్బీ దర్గా కమిటీ అధ్యక్షుడు హోతురు బాషా, ఉరవకొండ పీఏసీఎస్ చైర్మన్ వడ్ల షెక్షావలి, ఉరవకొండ పట్టణ కన్వీనర్ బ్యాంకు ఓబులేసు, చేనేత విభాగం నాయకులు గట్టు ఎర్రిస్వామి, కాసుల అంజి, పార్టీ రాష్ట్ర నాయకులు బసవరాజు, తిరుపాల్ శెట్టి, సింగాడి తిప్పయ్య, మాజీ ఎంపీపీ ఏసీ ఎర్రిస్వామి, ఈడిగ ప్రసాద్, వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ మీరంబాషా, పామిడి సలీం, వార్డు సభ్యులు పద్మావతి, షాహెనాజ్, ఓబుళమ్మ, శర్మాస్, ప్రభాకర్, అసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ భూస్థాపితం కావడం ఖాయం..

కణేకల్లు: అభివృద్ధి, సంక్షేమమే మా ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని గెనిగెర గ్రామంలో బుధవారం 'గడప గడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమం జరిగింది. ఎంపీపీ సంధ్య, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు పాటిల్ నాగిరెడ్డి, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు సీతారామిరెడ్డి, గౌని రాజశేఖర్, గోపాల్‌తో కలిసి విప్ కాపు ప్రతి గడపకూ వెళ్లి ప్రభుత్వం అందజేసిన సంక్షేమ పథకాలను వివరిస్తూ బుక్‌లెట్‌లను పంపిణీ చేశారు. అవ్వా.. పెద్దాయనా.. ఈ రోజు ఇంటి వద్దే వచ్చి పింఛన్ ఇచ్చారా? ప్రతి నెలా పింఛన్ సరిగానే ఇస్తున్నారా? లేదా? అంటూ విప్ కాపు లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. జగన్ పుణ్యమా అని మేముండే చోటే పింఛన్ ఇస్తున్నారు నాయనా.. గతంలో పింఛన్ కోసం పొద్దున్నే వెళ్లి పొద్దు మునిగేదాకా ఉండే వాళ్లమని ఇప్పుడా కష్టాలు లేవని వృద్ధులు ఆనందం వ్యక్తం చేశారు.

వందేళ్ల తర్వాత సిమెంటు రోడ్డు వేశాం..

ఊరు పుట్టినప్పటి నుండి గెనిగెరకు సరైన రోడ్డు లేదు.. మట్టిరోడ్డు.. గుంతల రోడ్డులోనే రాకపోకలు సాగించే వారు. కాలవ మంత్రిగా ఉన్నా రోడ్డు వేయలేదు. రోడ్డు లేక జనం పడుతున్న కష్టాలను చూసి సిమెంటు రోడ్డు నిర్మాణానికి రూ.1.09 కోట్లు మంజూరు చేయించి పనులను కూడా పూర్తి చేశామని విప్ కాపు పేర్కొన్నారు. మెయిన్ రోడ్డుతో పాటు, వీధి రోడ్లు అధ్వాన్నంగా ఉన్నా.. ఈ కంత్రీకి కనబడలేదన్నారు. ప్రజాధనం దోచుకోవడంపై చూపిన శ్రద్ధ అభివృద్ధిపై చూపలేదని మండిపడ్డారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ డి.పద్మావతి, మాజీ ఎంపీపీ రాజగోపాల్‌రెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు తిమ్మప్పచౌదరి, కణేకల్లు పట్టణ వైఎస్సార్‌సీపీ కన్వీనర్ టి.కేశవరెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ హనుమంతరావు, కోఆప్షన్ సభ్యులు సర్మాస్, భాస్కర్‌రెడ్డి, తిమ్మారెడ్డి, రాఘవరెడ్డి, వెంకటరెడ్డి, జయపారెడ్డి, పురుషోత్తంరెడ్డి, తిమ్మన్న, వన్నూరప్ప, శ్రీనివాసరెడ్డి, హనుమంతరెడ్డి పాల్గొన్నారు.

జగనన్న రుణం తీర్చుకుంటాం



పేదల కోసం రేయింబవళ్లు శ్రమించే జగనన్న మరో 30 ఏళ్లపాటు సీఎంగా ఉండాలి. గతంలో సీఎంగా ఉన్న చంద్రబాబు పేదల గురించి ఏనాడు పట్టించుకోలేదు. జగనన్న సీఎం అయినప్పటి నుంచి ఇప్పటి వరకూ పథకాల ద్వారా రూ.3.45 లక్షల మేర లబ్ధి చేకూరింది. జగనన్నకు ఓటు వేసి, గెలిపించుకుంటాం.

– జయమ్మ, గెనిగెర

ఘనంగా మడివాళ మాచిదేవ జయంతి

రాయదుర్గంటౌన్: రాయదుర్గంలో బుధవారం మడివాళ మాచిదేవ జయంతి వేడుకలను రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బుడేన్‌బావి వీధిలో ఉన్న మడివాళేశ్వర శివాలయంలో స్వామిని ప్రత్యేక అలంకరించి, పూజలు చేపట్టారు. రజక అభివృద్ధి సంఘం, అధ్యక్ష, కార్యదర్శులు తిప్పేస్వామి, రమేష్ మాట్లాడుతూ.. రజకులు కలిసికట్టుగా ఐక్యతతో హక్కుల సాధనకు కృషి చేయాలన్నారు. జిల్లాలోని ప్రతి గ్రామంలో మడివాళ మాచిదేవ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవాలన్నారు. రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రజక సంఘం నాయకులు ఈశ్వర్, వసంత్, రాజేష్, సురేష్, నాగప్ప, శివ, నాగరాజు, రవి, మోహన్, హనుమంత, రామాంజి, రుద్ర, తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.


మడివాళ మాచిదేవ చిత్రపటానికి పూజలు చేస్తున్న రజకులు

కౌలు రైతుల సంక్షేమానికి ప్రభుత్వం చర్యలు

కూడేరు: కౌలు రైతులు అప్పులతో ఆత్మహత్యలకు పాల్పడడటం సరికాదని.. రైతుల జీవనోపాధికి ప్రభుత్వం చర్యలు చేపడుతోందని ఏడీఏ వెంకటరాముడు అన్నారు. బుధవారం మండల పరిధిలోని ముద్దలాపురంలో జీవన రేఖ కార్యక్రమంలో భాగంగా రైతులు, కౌలు రైతులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కౌలు రైతుల సంక్షేమానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. భూ యజమాని అంగీకారం మేరకు కౌలు రైతులు పంట సాగుదారు కార్డులు పొందవచ్చన్నారు. రైతు భరోసా, ఇన్సూరెన్స్ కూడా వర్తిస్తుందన్నారు. భూమిపై యజమాని బ్యాంకుల్లో రుణాలు తీసుకోకపోతే కౌలు రైతులు రుణాలు పొందవచ్చని పేర్కొన్నారు. అనంతరం కూడేరు సమీపంలో తిమ్మారెడ్డి సాగు చేసిన జొన్నపంటలో ఈ–క్రాప్ నమోదును పరిశీలించారు. కార్యక్రమంలో ఏఓ నవత, ఏఈఓ శైలజ పాల్గొన్నారు.

వెన్నపూసను గెలిపించుకుందాం

బెళుగుప్ప: పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుందాం అని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ శ్రీనివాస్, బెళుగుప్ప సహకార సంఘం అధ్యక్షుడు శివలింగప్ప పేర్కొన్నారు. బుధవారం మండలంలోని బెళుగుప్ప సచివాలయం-1, సచివాలయం-2, నక్కలపల్లి గ్రామాల్లో మండల యువజన విభాగం నాయకుడు శ్రీనాథ్‌రెడ్డితో కలసి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి రవీంద్రారెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని సచివాలయాలు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, గ్రాడ్యుయేట్ ఓటర్లను కలశారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి వేయించి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు వెంకటరెడ్డి, తిప్పేస్వామి,అంగడి ఎర్రిస్వామి, రామాంజినేయులు, యోగేశ్వరరెడ్డి, సుధాకర్ పాల్గొన్నారు.


ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూసకు మద్దతుగా ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయండి

కళ్యాణదుర్గం: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని ఆర్డీఓ నిశాంత్‌రెడ్డి సూచించారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో బుధవారం కళ్యాణదుర్గం, రాయదుర్గం నియోజకవర్గాల రెవెన్యూ, మున్సిపల్, హౌసింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా మున్సిపాలిటీల పరిధిలోని జగన్న లే అవుట్లలో నిర్మాణాల పురోగతిపై ఆరా తీశారు. నేటికీ పునాదులు, బేస్‌మట్టం స్థాయిలో ఆగిపోయిన నిర్మాణాలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. లబ్ధిదారులకు అవగాహన కల్పించి త్వరతగతిన నిర్మాణాలు పూర్తయ్యేలా చూడాలన్నారు. అనంతరం ఆన్‌లైన్‌లో ఏర్పడే సాంకేతిక ఇబ్బందులను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. సమావేశంలో తహసీల్దార్లు మారుతి, నాగరాజు, మున్సిపల్ కమీషనర్‌లు వెంకటేశులు, దివాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పనులు నాణ్యతగా చేపట్టండి

కళ్యాణదుర్గం: జగనన్న లే అవుట్‌లలో థర్డ్ ఆప్షన్ కింద ఇళ్లు నిర్మిస్తున్న కాంట్రాక్టర్లు ఇంటి పనులను నాణ్యతగా చేపట్టాలని హౌసింగ్ డీఈఈ శైలజ సూచించారు. బుధవారం స్థానిక గూబనపల్లి లే అవుట్‌లో థర్డ్ ఆప్షన్ కింద నిర్మించుకుంటున్న ఇళ్లను ఏఈ రామ్మోహన్‌తో కలిసి పరిశీలించారు. నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని చెప్పారు. నిర్దేశిత గడువులోపు ఇళ్ల నిర్మాణాలు పూర్తవ్వాలన్నారు.


అధికారులతో మాట్లాడుతున్న ఆర్డీఓ నిశాంత్ రెడ్డి

వ్యవసాయ, అనుబంధ రంగాల అభివృద్ధికి కృషి

బెళుగుప్ప: వ్యవసాయ అభివృద్ధిలో భాగంగా పశు పోషణకు సాంకేతిక సాధనాలతో మెరుగైన సేవలు అందించాలని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలో నూతన పశువైద్యశాల భవనానికి బెళుగుప్ప వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు శివలింగప్ప, మండల పశు వైద్యాధికారి రమేష్‌తో కలిసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రూ. 20 లక్షల నిధులతో నూతన పశు వైద్యశాలను నిర్మించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి వ్యవసాయ అనుబంధ రంగాల అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. ప్రజల ఆరోగ్య సమస్యలకు 104, 108 అంబులెన్సుల మాదిరిగానే పశువుల కోసం వైఎస్సార్ పశు సంచార పశువైద్యశాలల అంబులెన్స్‌లను ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు మమత, పార్టీ మండల కన్వీనర్ శ్రీనివాసులు, నక్కలపల్లి సర్పంచ్ రామిరెడ్డి, మాజీ సర్పంచ్ రామేశ్వరరెడ్డి, సచివాలయ కన్వీనర్లు కరుణాకర్, పూల ప్రసాద్, నాయకులు వెంకటరెడ్డి, పురుషోత్తం రాజు, తిమ్మారెడ్డి, నరసింహారెడ్డి, బాబురెడ్డి, గాంగ్యానాయక్, సుంకానాయక్, నరిగన్న, పశుసంవర్ధక శాఖ సచివాలయాల సహాయకులు మారుతి, వంశీ, తిమ్మరాజు పాల్గొన్నారు.


పశువైద్యశాల భవన నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వ

భూ సమస్యల పరిష్కారమే లక్ష్యం



మాట్లాడుతున్న మండల సర్వేయర్ ప్రసాద్


వజ్రకరూరు: భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ రీసర్వే కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు మండల సర్వేయర్ ప్రసాద్, రీసర్వే డిప్యూటీ తహసీల్దార్ కేశవరెడ్డి వెల్లడించారు. బుధవారం మండలంలోని గంజికుంట, పొట్టిపాడు గ్రామాల్లో జగనన్న శాశ్వత భూ హక్కు–భూరక్ష పథకంపై రైతులకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అన్ని గ్రామాల్లో భూ సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు. రీ సర్వేకు ప్రతి రై తూ సహకరించాలని కోరారు. విచారణ సమయంలో రైతులు తమ వద్ద ఉన్న రికార్డులు తీసుకుని రావాలన్నారు. ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు.

రీసర్వే పారదర్శకంగా చేపట్టాలి

కుందుర్పి: ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామాల్లో భూ సర్వేను పారదర్శకంగా చేపట్టాలని తహసీల్దార్ విజయకుమారి పేర్కొన్నారు. బుధవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో ఆర్ఐలు, సర్వేయర్లు, వీఆర్ఓలతో సమీక్ష నిర్వహించారు. భూముల రీసర్వేలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఇప్పటికే ఎస్.మల్లాపురం రెవెన్యూ గ్రామంలో 970 ఎకరాల్లో సర్వే చేపట్టి, రైతులకు శాశ్వత భూహక్కు పత్రాలు అందజేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో డీటీ తిప్పేస్వామి, ఆర్ఐలు రమాదేవి, కుళ్లాయప్ప పాల్గొన్నారు.

జాతీయస్థాయి త్రోబాల్ పోటీలకు ఎంపిక


నాజియాను అభినందిస్తున్న దృశ్యం


ఇందును అభినందిస్తున్న ఉపాధ్యాయులు

బ్రహ్మసముద్రం: మండల పరిధిలోని పాలవెంకటాపురం ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని పాలబండ్ల ఇందు జాతీయస్థాయి త్రోబాల్ పోటీలకు ఎంపికై ంది. ఇటీవల నంద్యాలలో స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్రస్థాయి అండర్–14 త్రోబాల్ పోటీల్లో జిల్లా బాలికల జట్టుకు ప్రాతినిథ్యం వహించిన ఇందు.. ఉత్తమ ప్రతిభ కనబరిచింది. దీంతో జాతీయస్థాయి త్రోబాల్ పోటీలకు ఎంపిక చేశారు. బుధవారం పాఠశాల ఉపాధ్యాయ బృందం, పాఠశాల కమిటీ సభ్యులు ఇందును అభినందించారు.

బెళుగుప్ప: గంగవరం ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న నాజియా గత నెల 29, 30 తేదీల్లో నంద్యాలలో జరిగిన అండర్–14 స్కూల్ గేమ్స్‌లో రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీల్లో అనంతపురం జిల్లా జట్టు తరఫున పోటీల్లో పాల్గొంది. జట్టు రన్నరప్‌గా నిలవడంలో కీలకపాత్ర పోషించింది. బుధవారం పీసీ కమిటీ చైర్మన్ మంజునాథ తదితరులు అభినందించారు.

క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు

రాయదుర్గంటౌన్: విద్యార్థి దశ నుంచే చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, బళ్లారికి చెందిన జీకే ఫౌండేషన్ అధినేత జీకే స్వామి (విజయ్) పేర్కొన్నారు. ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన క్రీడల్లో ప్రతిభ చూపిన క్రీడాకారులతో పాటు టోర్నీ విజేతలకు బుధవారం పట్టణంలోని జూనియర్ కళాశాల ఆవరణలో బహుమతుల ప్రదానోత్సవం జరిగింది. వారు మాట్లాడుతూ.. తల్లిదండ్రులు తమ పిల్లలను క్రీడల్లో కూడా ప్రోత్సహించాలన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ శ్రీనివాసరెడ్డి, వార్డు ఇన్‌చార్జ్‌లు శివకుమార్, రామాంజనేయులు, నిజాముద్దీన్, జీకే ఫౌండేషన్ సభ్యులు పసుపులేటి రవి, సుధాకర్, ఆనంద్, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకులు కొట్రేష్, అనిల్, రాజు, అంజి, వంశీ పాల్గొన్నారు.

విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు

కూడేరు: మండలంలో తాగునీటి సమస్య తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలని ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ షఫ్రీన్ సిబ్బందిని ఆదేశించారు. బుధవారం మండల పరిధిలోని పీఏబీఆర్ డ్యాం వద్ద ఉన్న సీపీడబ్ల్యూఎస్ ప్రాజెక్ట్ సిబ్బందితో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎక్కడైనా పైపులైన్లు దెబ్బతిన్నా, లీకేజీలున్నా ముందుగానే గుర్తించి వెంటనే మరమ్మతులు చేపట్టాలన్నారు. వేసవిలో తాగునీటి సమస్యను ఎదుర్కొంటున్నామని ప్రజల నుంచి ఫిర్యాదులు రాకూడదన్నారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. పెండింగ్‌లో ఉన్న వేతనాలు మంజూరయ్యేలా చూడాలని వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జేఈ ఫాతిమా, సూపర్‌వైజర్ మంజునాథ్ రెడ్డి పాల్గొన్నారు.

రైతులకు వరం 'వైఎస్సార్ జలకళ'

బొమ్మనహాళ్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రవేశపెట్టిన వైఎస్సార్ జలకళ పథకంతో రైతులకు ఎంతో మేలు చేకూరుతుందని ఎంపీపీ పద్మ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఈశ్వర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకుడు చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని ఉద్దేహాళ్ వద్ద వైఎస్సార్ జలకళ పథకం కింద ఎంపికైన రైతు రాముడు పొలంలో బోరు వేశారు. వైఎస్సార్ జలకళ ద్వారా రైతుల పొలాల్లో ఉచితంగా బోర్లు వేయిస్తున్న సీఎం జగన్‌కు రైతులు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఏపీడీ దేవరాజు, ఏపీఓ సంజీవ్‌కుమార్, వైస్ ఎంపీపీ కందేపల్లి రమేష్, మాజీ సర్పంచ్ కోటేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

వైఎస్సార్‌బీమా తక్షణ సాయం అందజేత

కళ్యాణదుర్గం: మున్సిపాలిటీ పరిధిలోని 21వ వార్డులో నివాసముంటున్న సలీం (38) బుధవారం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మున్సిపల్ వైస్ చైర్మన్ జయం ఫణి, కో–ఆప్షన్ అప్జల్, నాయకులు అంజి, షేక్షావలి, వెల్ఫేర్ అసిస్టెంట్ దివ్య, వలంటీర్ రఫీతో కలిసి బాధిత కుటుంబానికి వైఎస్సార్ బీమా పథకం తక్షణ సాయం కింద మృతుడి భార్య రమీజకు రూ.10 వేలు అందజేశారు. మిగిలిన సాయం త్వరలో ఖాతాలో జమ అవుతుందన్నారు.

ఈ–పంట నమోదు పరిశీలన

బ్రహ్మసముద్రం: ప్రతి రైతూ ఈ–పంట నమోదును తప్పనిసరిగా చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి సరిత తెలిపారు. బుధవారం మండలంలోని సంతే కొండాపురం, పిల్లలపల్లి, తీటకల్లు, బొమ్మగానిపల్లి పంచాయతీల్లో రబీ సీజన్‌కు సంబంధించి ఈ–పంట నమోదును పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకట్‌నాయుడు, ఏఓ నందకుమార్, సర్పంచులు గోవిందప్ప, ఆదినారాయణ రెడ్డి పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా అనిల్ కుమార్

రాయదుర్గంటౌన్: నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఊరువాకిలి అనిల్‌కుమార్ ఎంపికయ్యారు. జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆన్‌లైన్‌లో నిర్వహించిన యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో రాయదుర్గం అభ్యర్థిగా పోటీ చేసి ఎంపికయ్యారు.రాయదుర్గంలో కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తానని అనిల్ తెలిపారు.

బాల్య వివాహాలు నేరం

విడపనకల్లు: మండల కేంద్రంలోని వైకేపీ కార్యాలయంలో బాల్య వివాహాలపై చైల్డ్‌లైన్ అడ్వైజరీ బోర్డు ఆధ్వర్యంలో బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ బ్రహ్మయ్య మాట్లాడుతూ.. బాల్య వివాహాలు చట్ట విరుద్ధమన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువ శాతం మందికి బాల్య వివాహాలపై అవగాహన లేనందున బాల్య వివాహాలు చేస్తుంటారని తెలిపారు. బాల్య వివాహాలు చేసినా.. ప్రోత్సహించినా చర్యలు తీసుకుంటామన్నారు. బాల్య వివాహాలను ప్రోత్సహిస్తే వెంటనే 100, 1098 నంబర్లకు సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో చైల్డ్‌లైన్ కో–ఆర్డినేటర్ బాలజీ, టీం మెంబర్ భాగ్యలక్ష్మి, ఏఎస్ఐ దీన్ దయాళ్, ఉమారాణి పాల్గొన్నారు.